నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 20 జూలై 2023 | THURSDAY, JULY 20, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12


# రైతులంటే ఎందుకంత కడుపు మంట

## రేవంత్ రెడ్డిపై భగ్గుమన్న రైతాంగం



కొండమల్లేపల్లి రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్





**ఉచిత విద్యుత్‌పై అడ్డగోలుగా మాట్లాడ్తవా..?**

**రైతులను చీకట్లో నెట్టాలని చూస్తున్నవా..?**

**కాంగ్రెస్ పార్టీనే అంధకారంలో పడేస్తాం..**

**రైతు వేదికల సమావేశాల్లో నినదించిన కర్షకులు**

**రేవంత్ వ్యాఖ్యలపై ముక్తకంఠంతో ఖండన**

**అన్నదాతకు క్షమాపణ చెప్పాలని తీర్మానాలు**

**పెండ్లిపాకుల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

**కట్టంగూర్, చింతలపాలెంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి, శానంపూడి**


మధ్య పేజీల్లో..


'వ్యవసాయానికి 3 గంటలే కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ మాకొద్దు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 24 గంటల విద్యుత్‌తో ఏటా మూడు పంటలే మాకు ముద్దు.. బిడ్డ రేవంత్ రెడ్డీ ఒళ్లు జాగ్రత్త.. రైతులను మునుపటిలా చీకట్లోకి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీనే అంధకారంలోకి నెట్టేస్తం' అని రైతులు గర్జించారు. బుధవారం రైతు వేదికల్లో విద్యుత్‌పై నిర్వహించిన సమావేశాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరెంట్‌పై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. విద్యుత్‌పై అడ్డగోలుగా వాగిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ఎట్ల తిరుగుతారో చూస్తామని హెచ్చరించారు. సమావేశం ఆఖర్లో రేవంత్ రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తీర్మానాలు చేశారు. కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకుల రైతు వేదికలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, కట్టంగూరులో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చింతలపాలెంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

– కట్టంగూర్/ కొండమల్లేపల్లి/ చింతలపాలెం, జూలై 19

### రైతులను గోసపెడితే పుట్టగతులుండవ్



నాకు మా ఊర్లో నాలుగు ఎకరాల భూమి ఉంది. కేసీఆర్ ఇస్తున్న ఉచిత కరెంట్‌తో రెండు పంటలు పండిస్తున్నా. ఇప్పుడైతే కరెంట్ గురించి ఏ బాధ లేదు. మట్టిని నమ్ముకొని బతికే రైతుల బాధలు ఏనాడూ పట్టించుకోని రేవంత్ రెడ్డికి కరెంట్ గురించి ఏం తెలుస్తుంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినయి, పోయినయి. ఏనాడూ రైతుల గురించి ఆలోచన చేసిన నాయకుడు లేడు. ఏ టైమ్‌కు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి ఉండేది. లో ఓల్టేజీతో మోటర్లు కాలిపోతే అప్పుల పాలైనం. అర్ధరాత్రి, అపరాత్రి అనక కరెంట్ కాడికి పోతే పాములు కుట్టి, కరెంట్ షాక్‌గొట్టి ఎంతో మంది ప్రాణాలు పొయినై. ఇప్పుడు తెలంగాణలో సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంటే చూసి ఓర్వలేక రేవంత్‌రెడ్డి పనికిమాలిన మాటలు మాట్లాడడం సరికాదు. రైతులను గోసపెడితే పుట్టగతులుండవ్.

–బచ్చనబోయిన ఇద్దయ్య, రైతు, చింతకుంట్ల, కొండమల్లేపల్లి

# వర్షాతిరేకం

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముసురు

**పత్తితోపాటు మెట్ట పంటలకు జీవం**

**ఊపందుకోనున్న వరినాట్లు**

**నల్లగొండ జిల్లాలో 6.02 లక్షల ఎకరాల్లో సాగు**

**జిల్లా సగటు వర్షపాతం 12.3 మిల్లీమీటర్లు**


దామరచర్లలో ఊపిరి పోసుకున్న పత్తి చేను


తుర్కపల్లిలో కురుస్తున్న వర్షం

**అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలకు జీవం పోస్తున్నాయి. ముఖ్యంగా పత్తి, కంది వంటి మెట్టపంటలకు ఎంతో ఉపయుక్తం కానున్నాయి. ఇక నాన్‌ఆయకట్టులో వరినాట్లకు కూడా వర్షం మేలు చేస్తున్నది. మొత్తంగా ఈ సీజన్‌లో ఓ మాదిరి వర్షం కురుస్తుండడంతో హర్షం వ్యక్తమవుతున్నది. బుధవారం నల్లగొండ జిల్లాలో 12.3 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. వానకాలం సీజన్‌లో ఇప్పటివరకు జిల్లాలో 6.02 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో మెజార్టీ భాగం మెట్ట పంటలదే. మంగళ వారం నుంచి మూసీ కాల్వలకు సాగునీటిని విడుదల చేయగా ఈ సీజన్‌లో ఇంకా నాగార్జునసాగర్‌కు వరద మాత్రం మొదలు కాలేదు.**

– నల్లగొండ ప్రతినిధి, జూలై19(నమస్తే తెలంగాణ)


8లో..


# కేజీబీవీలకు క్రేజ్

**కస్తూర్బా విద్యాలయాల్లో సీట్ల పరిమితికి మించి అడ్మిషన్లు**

**మెరుగైన విద్య, వసతులతో పెరిగిన డిమాండ్**

**బాలికల విద్యకు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**నల్లగొండ జిల్లాలో 27 కేజీబీవీలు.. 7,859 మంది విద్యార్థినులు**

**ఈ విద్యా సంవత్సరం 6వ తరగతిలో చేరిన వారే 1,406 మంది..**

**దేవరకొండ కేజీబీవీలో అత్యధికంగా 659 మంది బాలికలు**


పెద్దవూర కేజీబీవీలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు


IVలో..


తల్లిదండ్రులు లేని, పేద కుటుంబాలకు చెందిన బాలికలకు మెరుగైన విద్యనందించేందుకు ఏర్పాటైన కస్తూర్బా విద్యాలయాలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీయట్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ వస్తున్నది. నాణ్యమైన బోధన, హాస్టల్ వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలతో కేజీబీవీలు కార్పొరేట్ స్థాయిలో కొనసాగుతున్నాయి. దాంతో అడ్మిషన్ల సంఖ్య భారీగా పెరిగింది. ఒక్కో తరగతిలో 40 సీట్లకు మాత్రమే పరిమితి ఉండగా 50 నుంచి 70 వరకు చేరారు. ఈ నేపథ్యంలో కొన్ని విద్యాలయాల్లో 'అడ్మిషన్లు ఫుల్' అనే బోర్డులు కనిపిస్తున్నాయి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 కేజీబీవీలు ఉండగా 7,859 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఈ ఏడాది 6వ తరగతిలోనే 1,406 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. దేవరకొండ కేజీబీవీలో అన్ని తరగతులు కలిపి అత్యధికంగా 659 మంది విద్యార్థినులున్నారు.

– రామగిరి, జూలై 19


